BBC LEARNING ENGLISH

# How do I…?

## Make a phone call

*This is not a word-for-word transcript.*

**సౌమ్య**

హాయ్ ! ‘How do I…’ కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. నాతో పాటూ Sam కూడా ఉన్నారు.

**Sam**
Hello, everybody. Welcome!

**సౌమ్య**

ఇవాళ్టి ఎపిసోడ్‌లో ఫోన్ కాల్ చేసి ఇంగ్లిష్‌లో ఎలా మాట్లాడాలో తెలుసుకుందాం. ముందుగా, ఇద్దరు వ్యక్తుల మధ్య ఫోన్‌లో జరుగుతున్న ఒక సంభాషణ విందాం. ఒకవేళ మీకు పూర్తిగా అర్థం కాకపోయినా కంగారుపడకండి. నేను మీకు సహాయం చేస్తాను. Peter ఎవరికి కాల్ చేసారు?

***Melissa’s mother***
*Hello?*

***Peter***
*Hello, is Melissa there, please? It’s Peter.*

***Melissa’s mother***
*Sorry, she's not here at the moment. Can I take a message?*

***Peter***
*It's ok. I'll call back later.*

**సౌమ్య**

విన్నారా? Peter, Melissa కి ఫోన్ చేసారు. కానీ ఆమెతో మాట్లాడడం కుదరలేదు. So, Sam, ఫోన్ కాల్ చెయ్యడానికి అవసరమైన భాషను ఒకసారి పరిశీలిద్దామా?

**Sam**
Good idea!


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

మొదట పీటర్ 'మెలిస్సా ఉన్నారా?' అని వాళ్ల అమ్మగారిని అడిగారు.

*'Is Melissa there, please?'*

**Sam**
Yes, we make this question with 'is', the person's name, and 'there'. Let's practise it together! Repeat after me:

'Is Melissa there, please?'

**సౌమ్య**

ఇప్పుడు పీటర్ తనని తాను ఎలా పరిచయం చేసుకున్నారో చూద్దాం. 'I'm Peter' అన్నారా? 'It's Peter' అన్నారా?

*'It's Peter'.*

**Sam**
He says 'It's'.

**సౌమ్య**

అవును, ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు మాత్రమే ఇలా చెప్తారు. ముఖాముఖి కలిసి మాట్లాడుతున్నప్పుడు 'I'm' అని గానీ 'My name's…' అని గానీ చెప్తారు.

**Sam**
…But on the telephone 'it's'.

**సౌమ్య**

ఇప్పుడు, మెలిస్సా వాళ్లమ్మ ఏం చెప్పారో మళ్లీ విందాం. Does she offer to do something?

*'Sorry, she's not here at the moment. Can I take a message?'*

**సౌమ్య**

Yes, she offers to 'take a message'…అంటే కబురు అందించడం. ఆమెకు ఏదైనా కబురు అందించాలా? అని అడిగారు.


© British Broadcasting Corporation 2018

**Sam**
But what did Melissa's mother say before that?

**సౌమ్య**
ఆ..ఆవిడ ముందు 'Sorry' చెప్పారు. తరువాత, 'she's not here'..ఆమె ఇక్కడ లేరు 'at the moment'..ఈ సమయంలో అన్నారు.
సరే, దానికి పీటర్ ఏం జవాబు ఇచ్చారో మళ్లీ విందాం. అతను ఏదైనా కబురు అందించమని చెప్పాడా?

*'It's ok. I'll call back later.'*

**సౌమ్య**
లేదు. చెప్పలేదు. 'It's ok' అన్నారు. 'No, thank you' అని చెప్పడానికి మరో పద్ధతి 'It's ok'. నేను మళ్లీ తరువాత కాల్ చేస్తాను.. 'I'll call back later' అన్నారు. ఈ వాక్యంలో 'I', 'will'..ఈ రెండిటినీ కలిపి 'I'll' అని పలకాలి. దీని తరువాత క్రియాపదం రావాలి. ఇక్కడ 'call back' అనేది క్రియాపదం.

**Sam**
Let's all practise together! Repeat after me:

'I'll call back later'.

Now it's time for you to have some practice!

**సౌమ్య**
Yes! మీరు ఎవరికైనా ఫోన్ కాల్ చేసారనుకుందాం. మిమ్మల్ని మీరు ఎలా పరిచయం చేసుకుంటారు? ఇక్కడ 'I'm' అని అనకూడదు, గుర్తుంచుకోండి. మీ పేరు చెబుతూ పరిచయం చేసుకోండి. మీరు చెప్పాక, Sam కూడా చెబుతారు. మీ జవాబుని, Sam చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.

**Sam**
It's Sam.

**సౌమ్య**
బావుంది. ఇప్పుడు, మీరు మెలిస్సాకు ఫోన్ చేసారు. కాని ఆమె ఫోన్ ఎత్తలేదు. వేరేవాళ్లు ఎత్తారు. అప్పుడు ఏమడుగుతారు? Sam చెప్పిన జవాబుతో సరిపోల్చుకోండి.


© British Broadcasting Corporation 2018

**Sam**
Is Melissa there, please?

**సౌమ్య**

Very nice! ఇప్పుడు మీరడిగిన ప్రశ్నకు జవాబు ఏం చెప్పారో వినండి.

*'Sorry, she's not here at the moment. Can I take a message?'*

**సౌమ్య**

దీనికి జవాబుగా మీరేం చెప్తారు. 'ఫరవాలేదు, నేను మళ్లీ తరువాత కాల్ చేస్తాను' అని చెప్పండి. మీ జవాబులో మొదటి భాగం 'it's' తో మొదలవ్వాలి. రెండో భాగం 'I'll' తో మొదలవ్వాలి. తరువాత, Sam చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.

**Sam**
It's ok. I'll call back later.

**సౌమ్య**

Great! మీకు ఫోన్ కాల్ చేసి మాట్లాడడం వచ్చేసింది.

**Sam**
Yes, congratulations! Please join us next week for another episode of 'How do I…'? Bye!

**సౌమ్య**

Bye!


© British Broadcasting Corporation 2018